# ఆలయ కోనేరు మూసివేతకు నిరసనగా ప్రశాంతంగా జడ్చర్ల బంద్

**- పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన హిందూ ధార్మిక సంఘాలు**



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై8:** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పాత బజార్ వద్ద పెద్ద గుట్ట పై వెలసిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం దగ్గర గత శుక్రవారం కోనేరు మూసివేసిన నేపథ్యంలో కోనేరు మూసివేతకు కారణమైన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హనుమాన్ దేవాలయం లో జరిగిన సమావేశంలో హిందూ ధార్మిక సంఘాలు రంగనాయక స్వామి ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జడ్చర్ల బంద్ కు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సోమవారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పాత బజార్ లో హనుమాన్ దేవాలయం వద్దకు హిందూ ధార్మిక సంఘాల నాయకులు యువకులు భక్తులు పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు చేరుకుని జడ్చర్ల బాదేపల్లి గాంధీ చౌక్ నుంచి సిగ్నల్ గడ్డ నేతాజీ చౌరస్తా పోస్ట్ ఆఫీస్ వద్ద కూరగాయల మార్కెట్ తదితర ప్రాంతాల్లో బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా హిందూ ధార్మిక సంఘాలు బంద్ ప్రకటనకు మద్దతు ఇస్తామని కిరణ మార్చంట్ సంఘం,ప్రైవేటు స్కూల్ సంఘాలు స్వచ్ఛందంగా బంద్ చేస్తున్నట్లు ప్రకటించారు.అనంతరం జడ్చర్ల నేతాజీ చౌరస్తా వద్ద రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా హిందూ ధార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ...బాదేపల్లి శ్రీ రంగనాయక స్వామి వద్ద కోనేరు మూసివేసిన కారకులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అనంతరం హిందూ ధార్మిక సంఘాలు రంగనాయక స్వామి ఆలయం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జడ్చర్ల సిఐ ఆదిరెడ్డి కి పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో రంజిత్ బాబు,శ్రీనివాస్ యాదవ్, ఫణిరాజ్,అంజి బాబు,ఈటె శ్రీను,సాహితీ రెడ్డి,విక్కీ, నరేష్,రాపోతుల శ్రీనివాస్, సూరేందర్, విడియో శ్రీను,పాత బజార్ శివ, నరేష్,బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలతో ఘన నివాళి

**- వైఎస్ఆర్ రెడ్డి రైతు బాంధవుడు**
**- రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో ప్రజలకు చేరువయ్యారు**
**- పెద విద్యార్థులకు ఫీజ్ రియాంబర్స్ మెంట్ తో విద్యను అందించిన మనుభావుడు**
**- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య**





**తొలి అక్షరం/బయ్యారం,జూలై8:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా సోమవారం బయ్యారం గంధంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి విగ్రహాలకు పూల మాలలతో ఘనంగా నివాళ్లు అర్పించి పండ్లు పంపిణి చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బయ్యారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య మాట్లాడుతూ..వైఎస్ రాజశేఖర్ రెడ్డి రైతు బాంధవుడుని వారి పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ దేవుడుగా భావించారని వైఎస్ఆర్ ని రైతులకు ఉచిత విద్యుత్,రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకంతో ప్రజలకు చేరువయ్యారని,పెద విద్యార్థులకు ఫీజ్ రియాంబర్స్ మెంట్ తో విద్యను అందించిన మనుభావుడని కొనియాడారు. వైఎస్ఆర్ భౌతికంగా లేకబోయిన ప్రజల గుండెల్లో కొలువైన నాయకులగా పేరు పొందారన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల మధుకర్ రెడ్డి,గడ్డం సురేష్ బాబు,భూక్యా ప్రవీణ్ నాయక్,నాయిని శ్రీనివాస్ రెడ్డి,భూక్యా లక్ష్మి,రవి నాయక్,పగడాల శ్రీను,ఏనుగుల రాకేష్,బొమ్మకంటి రాంమూర్తి,కొల్లిపాక రవి,పుల్లూరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

**-వైఎస్సార్ పాలన స్వర్ణ యుగం -కాంగ్రెస్ జిల్లా నేత అశోక్ గౌడ్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై8:** జన హృదయ నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు మండలంలోని చిన్ననాగారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్ చారి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత బైరు అశోక్ గౌడ్ మాట్లాడుతూ...స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పార్టీలకతీతంగా ఉచిత విద్యుత్ ఇందిరమ్మ ఇండ్లు బ్యాంకు రుణమాఫీ ఆరోగ్యశ్రీ తదితర పథకాలను ప్రవేశపెట్టి జన హృదయ నేత అయ్యాడన్నారు.వైయస్ పాలన ప్రజలకు స్వర్ణ యుగం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కదిరి జగన్ గౌడ్, పార్టీ నాయకులు తుమ్మనపల్లి సతీష్ చారి,బైరు వెంకటయ్య గౌడ్,గుండ్ల నరసయ్య,దాసరి ప్రకాష్, కొయ్యడి యాకాంతం గౌడ్,బండారు జంపయ్య గౌడ్,భత్తిని యాదగిరి,మాదగాని ముత్యాలు,కురిమెల రాజు,నెంబర్ వెంకన్న,చెడుపాక శేఖర్,బండారి జంపన్న,శంకర్,నరసయ్య,నరేష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులను శిక్షించాలి



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై 8:** ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన సీఐ జితేందర్ రెడ్డి తో పాటు ఇతర కానిస్టేబుల్ లను సస్పెండ్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న,గౌడ సంఘం నాయకులు గండు నాగయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో సోమవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్వర్గీయ ఎస్సై శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించారు.ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అకారణంగా తనను టార్చర్ పెట్టారని మరణవాంగ్మూలంలో మృతుడు ఎస్సై తెలిపిన విషయాలను వారు గుర్తు చేశారు. తక్షణమే కారకులను అరెస్టు చేసి ఎస్సై కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గోపన్ దాస్ కృష్ణ,నాగెల్లి వెంకన్న, మహంకాళి యాకయ్య,పప్పుల యాకన్న,లింగాల శ్రీనివాస్, బేతమల్ల మనోజ్, బేతమల్ల సురేష్,అమీర్, చాగంటి జంపయ్య,బోయిని వెంకన్న,ప్రవీణ్,జెన్నయ్య, పాషా,మద్దెల ప్రశాంత్ పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి ఆలయం కట్టడాలు ధ్వంసం చేయడం బాధాకరం

**- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి**



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై8:** జడ్చర్ల మున్సిపాలిటీ బాదేపల్లి పాత బజార్ పెద్దగుట్టపై వెలసిన శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి ఆలయం గుండం మూసివేయడం ఇతర కట్టడాలను ధ్వంసం చేయడం చాలా బాధాకరం అని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ...శ్రీ రంగనాయక స్వామి ఆలయం తాను ఎమ్మెల్యే గా వున్న హయాంలో అభివృద్ధి కోసం తన వంతుగా రోడ్డు మార్గం,శంకు చక్ర నామాలు,ఇతర పనులు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.పార్కు ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేసి టెండర్ పిలిచి కాంట్రాక్టర్ కొంత పనులు చేయడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే అన్నారు.అనంతరం ఎన్నికలు రావడంతో పనులు పూర్తి చేయలేదని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు.ఇంతలోనే ఇలాంటి సంఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు.ప్రజలు, భక్తులు,పెద్దలు, యువకులు ఎవరు కూడా ఆందోళన చెందకుండా వుండాలని మాజీ ఎమ్మెల్యే కోరారు.అలాగే ఆలయం గుండం పూర్వ వైభవం కోసం ఆలయం అభివృద్ధి కోసం మనం అందరం కలిసి పాటుపడుదాం ఇందు కోసం తన పూర్తి సహకారం అందించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు.గుండం పూడ్చి వేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.


# ఘనంగా వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు

**- వైఎస్ఆర్‌కి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దసాని సురేష్**

**తొలి అక్షరం/పెద్దవంగర,జూలై8:** పెద్దవంగర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ 75వ జయంతి సందర్భంగా కి దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దసాని సురేష్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వైఎస్ రాజశేఖర రెడ్డి 8 జూలై 1949– 2 సెప్టెంబర్ 2009, వై ఎస్ఆర్ గా ప్రసిద్ధి చెందిన భారతీయ రాజకీయ నాయకుడు.అతను రాష్ట్ర విభజనకు ముందు 2004 నుండి 2009 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 14వ ముఖ్యమంత్రిగా పనిచేశాడన్నారు. 1989,1991,1996, 1998 నాలుగు సార్లు కడప నుండి లోక్‌సభకు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఆరు సార్లు 1978, 1983, 1985 ఎన్నికయ్యారు.1999,2004–2009 పులివెందుల నుంచి పోటీ చేసిన ప్రతి ఎన్నికల్లో విజయం సాధించారు.ఆయన ముఖ్యమంత్రి పదవి చేపట్టిన కాలంలో ప్రజల నుండి ఎన్నో మన్ననలను పొందిన ఆయన జీవిత చరిత్ర నేటి తరానికి దిక్సూచి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు,దంతాలపల్లి ఉపేందర్, వెంకన్న,పవన్,సంపత్, తిరుమల్ రెడ్డి,మోహన్ రెడ్డి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల గుండెల్లో రాజశేఖర్ రెడ్డి



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై8:** పేదల గుండెలో రాజశేఖర్ రెడ్డి నిలిచి పోయాడని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు.సోమవారం నెల్లికుదురు మండల కేంద్రంలోని నైనాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి స్టేజి కామన్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రాజశేఖర్ రెడ్డి సిఎం హయంలో పెదలకొరకు పరితపించే మనస్సు ఉన్న మహరాజు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్ రెడ్డీ,కాసం లక్ష్మి రెడ్డి, గ్రామ నాయకులు, జాగిరి యాకసాయిలు,పెరుమండ్ల సమరం, యాకయ్య,మహేందర్,సోమ్మయ్య, శోబాన్,యూత్ అధ్యక్షులు ఎర్రుల క్రిష్ణ,అలాగే డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మద్ది రాజేష్,ఓబీసి సెల్ మండల నాయకులు వరిపెల్లి పూర్ణచందర్, మండల యూత్ అధ్యక్షులు గోగుల అశోక్,రమేష్, దాసరి ప్రకాష్,యాలద్రి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై8:** చెన్నారావుపేట మండల కేంద్రంలోని లింగగిరి గ్రామం ఎక్స్ రోడ్ గలక వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వై యస్ వీరఅభిమాని అనుముల సుధాకర్ గ్రామ పార్టీ నాయకుడు సప్పిడి బుచ్చయ్యఆధ్వర్యం లోజయంతి వేడుకలనుఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనుముల సుధాకర్ మాట్లాడుతూ.. పేదబడుగు బలహీన వర్గాల బాంధవుడు ఆరోగ్యశ్రీ ప్రధాత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిది వంగత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా తెలుగురాష్ట్రాల అభివృద్ధికి తాను చేసిన ఎన్నో సేవలను స్మరించు కోవలసిన అవసరం రెండు తెలుగు రాష్ట్రాలకు ఎంతోఉందిఅని తెలియజేయడం జరిగింది.తర్వాత పువ్వుల మాలలతో ఘననివాళు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సప్పిడి సాగర్,తాడెం ప్రభాకర్, కుక్కల అశోక్,బన్నీ, యాకయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన మక్సూద్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై8:** జడ్చర్లకు చెందిన మక్సూద్ నిన్న మాచారం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని అమీర్ పెట్ లోని వేల్నేస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు, విషయం తెలుసుకున్న జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ హైదరాబాద్ అమీర్ పెట్ లోని వేల్నేస్ ఆసుపత్రికి చేరుకుని మక్సూద్ ను పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ సూచించారు.

# ఘనంగా కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు వేడుకలు

**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై8:** స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సోమవారం నెల్లికుదురు మండలంలో తొర్రూర్ వ్యవసాయం మార్కెట్ తెలంగాణ రాష్ట్ర తొలి వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి,తెలంగాణ రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు.నెల్లికుదురు మండలంలో స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుట్టినరోజు సందర్భంగా తోరూర్ వ్యవసాయం మార్కెట్ తెలంగాణ రాష్ట్ర తొలి వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జిలకర యాలాద్రి పండ్లు పంపిణీ చేశారు.అట్టడుగు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కడియం శ్రీహరి నిండు నూరేళ్లు జీవించి ప్రజలకు సేవ చేయాలని ఆ భగవంతున్ని జిలకర యాలాద్రి కోరారు.ఈ కార్యక్రమంలో రమణ,విజయ,రాములు,వేణు మాధవ్,సీతాలక్ష్మివిజయ భాయి,వెంకటయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



